*RELEASED FROM*
*CPI(M) state office*
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 15.03.2016

# అరెస్టులకు వామపక్షాల ఖండన

రాయలసీమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈరోజు చేపట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమంపై ప్రభుత్వం నిర్భందాన్ని ప్రయోగించి, అరెస్టులు చేయడాన్ని వామపక్షపార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

వెనుకబడిన రాయలసీమకు విభజన చట్టంలో ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీ తదితర హామీలను నెరవేర్చాలని, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులను వెంటనే నిర్మించాలని విభజన నాటినుండి వామపక్షాలు, ప్రజలు కోరుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. రాజధానికి అనుసంధానం చేస్తూ రోడ్డు, రైల్వే మార్గాల నిర్మాణం వెంటనే చేపట్టాలని రాయలసీమ అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న కోరికలను సైతం ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఈ నేపథ్యంలో రాయలసీమ అభివృద్ధికోసం తమగోడు వినిపించుకోవడానికి హైదరాబాద్‌కు వచ్చినవారిపై ప్రభుత్వం నిర్భందాన్ని ప్రయోగించింది. ర్యాలీగా వెళ్తున్నవారిని అడ్డుకొని అరెస్టులు చేయడం దుర్మార్గం. అరెస్టు అయినవారిలో సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఎ.గఫూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు మరియు రాయలసీమ ప్రాంత సిపియం కన్వీనర్ జి.ఓబులు, ఉభయ పార్టీల జిల్లాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మరియు ఇతర వామపక్ష నాయకులు, కార్యకర్తలు వున్నారు. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

రాయలసీమ నాలుగు జిల్లాలనుండి హైదరాబాద్ బయలుదేరకుండా అన్ని జిల్లాల్లోనూ ముందస్తు అరెస్టులతో అడ్డుకున్నారు. హైదరాబాద్ చేరిన ప్రజలను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం నిర్భంధాన్ని విధిస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

| | | | |
|---|---|---|---|
| **సిపిఐ(యం)** | **సిపిఐ** | **సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ** | |
| **సిపిఐ(యంఎల్)** | **యంసిపిఐ(యు)** | **సిపిఐ(యంఎల్)లిబరేషన్** | |
| **సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ** | **యస్‌యుసిఐ(సి)** | **ఫార్వర్డ్‌బ్లాక్** | **ఆర్‌యస్‌పి** |